జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 12-10-2025 పేజీలు : 6

కరీంనగర్ బ్యూరో : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల నియామకాలపై దృష్టి సారించింది. ఈ నెలాఖరులోగానే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్న అధిష్ఠానం ఇప్పటికే అందుకోసం పరిశీలకులను నియమించింది. ఏఐసీసీ కర్నాటకకు చెందిన ఎమ్మెల్యే మన్నె శ్రీనివాస్‌ను జిల్లా పరిశీలకుడిగా నియమించగా టీపీసీసీ కరీంనగర్ కార్పొరేషన్ పరిశీలకుడిగా ఎంపీ చలిమెల కిరణ్‌కుమార్‌రెడ్డిని జిల్లా పరిశీలకురాలిగా ఆత్రం సుగుణను నియమించింది. ఈ పరిశీలకులు ఆదివారం సాయంత్రానికి జిల్లాకు చేరుకొని నాలుగురోజులపాటు వివిధ ప్రాంతాల్లో పర్యటించడమే కాకుండా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా, కాంగ్రెస్ నగర అధ్యక్షుడిగా ఎవరిని నియమించాలో కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలను సేకరిస్తారు. కార్యకర్తలు, నేతల నుంచి మద్దతు వచ్చిన ఆరు పేర్లతో వారు అధిష్ఠానానికి ప్రతిపాదనలు పంపిస్తారని సమాచారం. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడితోపాటు కాంగ్రెస్ నగర అధ్యక్షుడిని నియమించనున్నారు. అన్ని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పట్టణాల కమిటీలను జిల్లా స్థాయి కమిటీలుగా పార్టీ భావిస్తున్నది. ఈ నేపథ్యంలో కరీంనగర్ డీసీసీతోపాటు కాంగ్రెస్ నగర కమిటీకి కూడా అధ్యక్షులను నియమించనున్నారు.



# సారథులెవరో!?

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల నియామకాలపై దృష్టి సారించింది - డీసీసీ అధ్యక్ష పీఠం ఎవరికి దక్కేనో?

## రైతు ఆదాయ పెంపుకై
# కిసాన్ గ్రామీణ మేళా

### కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి. సుగుణాకర్ రావు

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 11( ప్రజాజ్యోతి):
కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో డిసెంబర్ 1, 2, 3 తేదీలలో రైతు ప్రయోజనాలకై కిసాన్ గ్రామీణ మేళా నిర్వహిస్తున్నామని కిసాన్ జాగరణ్ అధ్యక్షులు రైతు నాయకులు పి సుగుణాకర్ రావు తెలిపారు. కరీంనగర్ లో శనివారం పత్రికా సమావేశం నిర్వహించారు. మిగతా 4లో...




## భీమేశ్వర ఆలయంలో ప్రారంభమైన ఆర్జిత సేవలు

రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి ): వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి లో భాగంగా శనివారం రాజన్న ఆలయం నుండి ఉత్సవ మూర్తులను భీమేశ్వర స్వామి ఆలయం వరకు పల్లకి సేవలో ఊరేగింపుగా ఆలయ అధికారులు, అర్చకులు తీసుకువచ్చారు వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి లో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధం ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో లాంచనంగా ఆర్జిత సేవలు ప్రారంభం చేశారు.



# “పాటిశ్రేష్ట కు ఆత్మీయ సన్మానం

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య.**



**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన పాటి దేవయ్య శోభ దంపతుల పెద్ద కుమార్తె పాటి శ్రేష్ట కు ఐ సి డి సి ఎక్స్టెన్షన్ గ్రేడ్ వన్ ఉద్యోగం సాధించిన సందర్భంగా శనివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య శాలువాతో సత్కరించి పుష్పగుచ్చము అందజేసి శుభాకాంక్షలు తెలిపారు .పేదరికం జయించిన అమ్మాయి నీప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ప్రజాసేవలో పేద బలహీన వర్గాల వారికి తమ సేవలను అందించాలని శ్రేష్ఠను కోరారు. శ్రేష్ట తల్లిదండ్రులు దేవయ్య శోభ దంపతుల ను ప్రత్యేకంగా అభినందించి పేదరికంలోనైనా ఉన్నత చదువు చదివించిన దేవయ్యను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండ రమేష్ ,దేవా రెడ్డి ,ప్రవీణ్ రెడ్డి ,అంజనేయులు సురేష్ ,జబ్బర్, పెంజర్ల నారాయణ ,దేవయ్య, మద్ది వేణి కృష్ణ, బాలయ్య ,పాశం హరీష్ , తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మేర సంఘ భవనానికి రూ. 20 లక్షలు నిధులు

**మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం**

**మంథని, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):**
మంథని పట్టణంలో మేర కుల సంఘ భవనం నిర్మాణానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు రూ. 20 లక్షలు మంజూరు చేశారు. మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ మేర కులస్తులు శనివారం మంథని నుండి పట్టణంలోని బతుకమ్మ చౌక్ వద్ద వారి నుండి అంబేద్కర్ చౌక్ వరకు మహిళలు, పిల్లలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మేరు సంఘం నాయకులు మంతెన సాయిచరణ్ (టింకు), మాడిశెట్టి రాజేశ్వర్, మాడిశెట్టి ప్రతాప్, గూడూరి సులోచన లు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మేము కుల సంఘ భవనాన్ని నిర్మించుకుంటామని అన్నారు. కుట్టు మిషన్లతో బట్టలు కుట్టుకుని జీవించే మేము గ్లోబలైజేషన్ లో భాగంగా రెడీమేడ్ దుస్తుల వ్యాపారాల వల్ల ఉపాధి కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, మాకు అత్యాధునిక కుట్టు మిషన్ లను, ప్రభుత్వం నుండి రుణాలను అందించి ఆదుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామన్నారు. బడుగు బలహీన వర్గాలకు మంత్రి శ్రీధర్ బాబు చేయూత అందిస్తున్నారని అందులో భాగంగా మేర కులస్తులను గుర్తించి మంథనిలో మేర సంఘ భవనానికి నిధులు కేటాయించడం శుభ పరిణామమని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, బీసీ సెల్ నాయకులు గోటికారి కిషన్ జీ, ఆయిలి శ్రీనివాస్, మంథని మేర సంఘం నాయకులు పెండ్యాల తిరుమలయ్య, గూడూరి రాజేందర్, రాపర్తి సంతోష్, మాడిశెట్టి రాజేందర్, మంతెన శంకరయ్య, మాడిశెట్టి శ్రీనివాస్, సుదర్శన్, సురేందర్, గూడూరి ధనుంజయ, గట్ల శ్రీకాంత్, మాడిశెట్టి లక్ష్మీనారాయణ, రాయి ప్రకాష్, విష్ణువర్ధన్, మంతెన రాజు, సదానందం, పెండ్యాల రామ్ కుమార్, రాయి వేణుగోపాల్, పెండ్యాల శ్రీధర్, చంద్రశేఖర్, మాడిశెట్టి సంతోష్, నాగార్జున, సాయికిరణ్, పెండ్యాల లిఖిత్ లతో పాటు మేరు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జమ్మికుంటలో ఎస్ ఎస్ ఫిష్ మర్చంట్ ప్రారంభం

**-నాణ్యమైన చేపలను కస్టమర్లకు అందించాలి-కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్**

**జమ్మికుంట, అక్టోబర్ 12 (ప్రజాజ్యోతి) :**
జమ్మికుంట పట్టణంలో లైవ్ ఫిష్ మర్చంట్ ను కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ ప్రారంభించారు. జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి సురేష్ అనే యువకుడు పట్టణ ప్రజలకు నాణ్యమైన చేపలను సరసమైన ధరలకు అందించాలనే ఉద్దేశంతో ఎస్ ఎస్ ఫిష్ మర్చంట్ ను ఏర్పాటు చేయగా దానిని పింగళి రమేష్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన చేపలను అందించాలని ఏర్పాటుచేసిన ఎస్ఎస్ ఫిష్ మర్చంట్ ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. జమ్మికుంటలో ప్రజలకు అందుబాటులో చికెన్ మటన్ షాపులు అందుబాటులో ఉన్నాయని ప్రకృతి సిద్ధంగా లభించే చేపల మార్కెట్ ఉన్నప్పటికీ లైవ్ చేపలను ప్రజలకు అందించాలని సురేష్ ఏర్పాటు చేసుకున్న



ఈ షాపు మంచి పేరు తెచ్చుకొని ముందుకు పోవాలని సూచించారు. ప్రజలకు నాణ్యమైన చేపలను విక్రయించాలని లాభం తక్కువ ఉన్నప్పటికీ నాణ్యమైనవి ప్రజలకు అందిస్తే త్వరగా షాప్ అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

# నేటి నుండి భీమన్న ఆలయంలో రాజన్న దర్శనం

**-అభివృద్ధి పనుల దృష్ట్యా భక్తులకు తాత్కాలిక ఏర్పాట్లు**

**-ఈవో ఎల్ రమాదేవి**

**వేములవాడ, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి):**
వేములవాడ రాజన్న ఆలయంలో ఆలయ విస్తరణ, అభివృద్ధి పనుల కారణంగా భక్తుల దర్శనాల్లో, సేవల్లో తాత్కాలిక మార్పులు చేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈవో రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల నేపథ్యంలో, భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించేందుకు శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో తాత్కాలిక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శనివారం నుండే శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం నుండి దర్శనాలు ప్రారంభమయ్యాయని, ఆదివారం నుండి శ్రీ



రాజరాజేశ్వర స్వామి ఆలయంలోని సాధారణ దర్శనాలను నిలిపివేయడం జరుగుతున్నప్పటికీ, ఆలయంలో స్వామివారికి జరిగే నిత్య కైంకర్యాలు మాత్రం యథావిధిగా, శాస్త్రోక్తంగా నిర్వహించబడతాయని ఈవో స్పష్టం చేశారు.?ఆలయ అభివృద్ధిలో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయానికి భక్తులు, ప్రజలు సహకరించి, తాత్కాలికంగా ఏర్పాటు చేసిన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం నుండి రాజన్న దర్శనం చేసుకోవాలని కోరారు.

# మీసేవ నిర్వాహకుడి హత్యలో 24 గంటల్లో ఐదుగురు అరెస్ట్

**రామగిరి, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి) :**
మీసేవ నిర్వాహకుడి హత్యలో 24 గంటల్లోనే నిందితులు ఐదుగురని పోలీసులు పట్టుకున్నారు. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీ సమాఖ్య కార్యాలయంలో మీసేవ నిర్వాహకుడు కోట చిరంజీవి (35), న్యూ



మారేడుపాక హత్య కేసులో పోలీసులు 24 గంటల్లోనే నిందితురాలు సంధ్యారాణి, ఆమె భర్త కుమార్, తండ్రి మల్లయ్య, అన్న నరేష్, బావమరిది చందులను పోలీసులు అరెస్టు చేశారు. గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ వెల్లడించిన వివరాల ప్రకారం మృతుడు చిరంజీవి, సంధ్యారాణితో పరిచయం పెంచుకుని తరచూ కాల్స్ చేస్తూ వేధించేవాడు. భయంతో ఆమె దూరంగా ఉండగా, ఆమెను, ఆమె కుటుంబాన్ని చంపుతానని బెదిరించడంతో సంధ్యారాణి తన భర్తకు విషయం చెప్పిగా, గ్రామంలో పంచాయతీ నిర్వహించారు. అయినప్పటికీ చిరంజీవి వేధింపులు ఆగలేదు. అక్టోబర్ 10న సంధ్యారాణి పనిచేస్తున్న కార్యాలయానికి వచ్చిన చిరంజీవి సంధ్యారాణితో వాగ్వాదించగా, ఆమె తన కుటుంబ సభ్యులకు విషయాన్ని చేరవేయగా, వచ్చిన ఆమె కుటుంబ సభ్యులు చిరంజీవిపై దాడి చేశారు. తండ్రి మల్లయ్య ముందుగానే తెచ్చుకున్న ఇనుపరాడుతో చిరంజీవి తలపై బలంగా కొట్టగా , భర్త కుమార్, అన్న నరేష్, బావమరిది చందులు కలిసి చిరంజీవి పై దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందాడు. ఏసీపీ ఎం.రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు నిందితులను పెంచికల్‌పేట్ ఎక్స్‌రోడ్ వద్ద పట్టుకొని, మూడు బైక్‌లతో పాటు హత్యకు ఉపయోగించిన ఇనుపరాడు, చాకును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించారు.

# ఖతార్ లో ఘనంగా తెలంగాణ ధూమ్ దాం ఆట పాట

**అలరించిన ఫోక్ సాంగ్స్**

**కోనరావుపేట: అక్టోబర్.11(ప్రజా జ్యోతి):**
తెలంగాణ ప్రజా సమితి ఖతర్ ఆధ్వర్యంలో ఇండియన్ ఐడల్ స్కూల్ ఓపెన్ గ్రామంలో గురువారం రాత్రి తెలంగాణ ధూంధాం ఆటపాట ఘనంగా నిర్వహించారు. ఇండియన్ ఎంబసి కౌన్సిలర్ హెడ్ శ్రీ వైభవ్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఈ యాంకర్ గా రాములమ్మ వ్యవహరించగా సింగర్ వరం పాడిన ఫోక్ సాంగ్స్ అలరించాయి. ఇంకా చిన్నారులు ఆడపడుచుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి సుమారు 3 వేల మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో




తెలంగాణ ప్రజా సమితి ఖతర్ ప్రెసిడెంట్ గద్దె శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ మండల అశోక్, కార్యక్రమ కమిటీ సభ్యులు గడ్డం హారిక,ఉప్పుల సతీష్, వెల్దండి వేణు ప్రసాద్,రాధిక,గౌరీ,మనోజ్, ఉపేందర్ తెలంగాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసేడు లో “పోలీసుల మార్నింగ్ వాక్”

**సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**రూరల్ సిఐ లక్ష్మీనారాయణ**





**ఇల్లందకుంట,అక్టోబర్11 ( ప్రజాజ్యోతి ):**ఇల్లందకుంట మండలం సిరిసేడు లో “పోలీస్ మార్నింగ్ వాక్” కార్యక్రమాన్ని నిర్వహించారు. జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ హాజరై మాట్లాడుతూ.. సిపి గౌస్ అలం, ఎసిపి మాధవి ఆదేశాల మేరకు గ్రామాలలో “పోలీస్ మార్నింగ్ వాక్” కార్యక్రమంలో భాగంగా సిరిసేడు సందర్శించామని తెలిపారు..సిసి కెమెరాల ప్రాముఖ్యత, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఎవరైనా మాదక దవ్యాలను వినియోగించినట్లయితే పోలీసులకు తెలుపాలని వారి సమాచారం గోపియంగా ఉస్తామని తెలిపారు. గంజాయి వాడకంతో యువత భవిష్యత్తు చిత్తవుతుందని తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.. కెమెరాల ఏర్పాటు కోసం గ్రామ ప్రజలు రూ. 60వేల మొత్తాన్ని అందించారు. మరిన్ని నిధులు జమ చేసి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.

## ఖని నుంచి మేడారం కు ప్రత్యేక బస్సు సౌకర్యం

**ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం**

**గోదావరిఖని , అక్టోబర్ 10(ప్రజా జ్యోతి) :**

గోదావరిఖని నుంచి మేడారం కు ప్రత్యేక బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు గోదావరిఖని ఆర్టీసీ డిపో నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 15న ఉదయం గం 5లకు బయలుదేరి అదే రోజు రాత్రి గోదావరిఖని చేరుకుంటుందని తెలిపారు.లక్నవరం,బొగత వాటర్ ఫాల్స్,మేడారం వరకు ఈ ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు ను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఈ యాత్ర ప్యాకేజీ చార్జీ పెద్దలకు రూ.900లు,పిల్లలకు రూ.700 నిర్ణయించినట్లు,మరిన్ని వివరాలకు 7013504982,7382847596 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

## ఎల్వి ప్రసాద్ ఉచిత కంటి వైద్య సేవలు అభినందనీయం

**వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్**

**వేములవాడ, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి):**వేములవాడ పోలీసు సిబ్బందికి ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ, విధుల నిర్వహణలో ఉండే పోలీసు సిబ్బంది కంటి ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ?ఈ శిబిరంలో వేములవాడ పోలీసు సిబ్బంది అందరికీ అత్యాధునిక పరికరాల సహాయంతో పూర్తిస్థాయి కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం కంటి అద్దాలు అవసరం ఉన్న సిబ్బందికి ఎటువంటి రుసుము తీసుకోకుండా వాటిని ఉచితంగా అందించారు. ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు. ?ఈ సందర్భంగా వేములవాడ సీఐ వీరప్రసాద్ మాట్లాడుతూ నిత్యం ఒత్తిడితో కూడిన విధులు నిర్వర్తించే పోలీసులకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని, ముఖ్యంగా కంటి పరీక్షలు నిర్వహించడం ద్వారా సిబ్బంది ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ చూపవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన పోలీసు సిబ్బంది అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.?ఈ ఉచిత కంటి పరీక్షల శిబిరంలో ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బంది ఎ. నిఖిల్, వై. రాజ్‌కుమార్, ఎ. నాగరాజు, బి. భార్గవి పాల్గొన్నారు. వీరు పోలీసు సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించి, కంటి ఆరోగ్యంపై తగిన సూచనలు, సలహాలు అందించారు.




## యాదవ సంఘం భవనం కోసం రూ. 40 లక్షల నిధులు

**కృతజ్ఞతతో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం**

**మంథని, అక్టోబర్ 11 (ప్రజాజ్యోతి):**

మంథని మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం బోయిన్ పేట లోని రాధాకృష్ణ యాదవ సంఘం భవనం నిర్మాణం కోసం రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రూ. 40 లక్షలు నిధులు మంజూరు చేయించారు. నిధులు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యాదవ సంఘం ఆధ్వర్యంలో శనివారం మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ గొల్లగూడెంలో యాదవ సంఘం నాయకులు శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ యాదవ సంఘం, గొల్లగూడెం అధ్యక్షులు పర్శవేన గణేష్ యాదవ్, మంథని మండల యాదవ సంఘం అధ్యక్షుడు పర్శవేన మోహన్ యాదవ్ లు మాట్లాడుతూ యాదవ సంఘం భవనం నిర్మించుకొని కమ్యూనిటీ హాల్ గా, అన్ని రకాలుగా మా యాదవ సంఘం కు ఉపయోగపడేటట్టుగా చేసుకుంటామని తెలిపారు. మా గొల్లగూడెం యాదవ కులస్తులు అందరూ మంత్రి కి ఎంతో రుణపడి ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో మంథని కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు పోలు శివ, యాదవ సంఘం



నాయకులు పర్శవేణ (ఆర్కె) రాజు యాదవ్, మిరియాల శ్రీనివాస్ యాదవ్, పేరవేన కొమురయ్య యాదవ్, పర్శవేన సతీష్ యాదవ్, గడ్డి కుమార్ యాదవ్, పర్శవేన సంతోష్ యాదవ్, పర్శవేన శంకర్ యాదవ్, ఉడుత రవి యాదవ్, నాగనవేన సతీష్ యాదవ్ , తాత అంకుష్ యాదవ్, ముచ్చర్ల రవి యాదవ్, ఎర్రవేణ వినయ్ యాదవ్, మిరియాల శ్రావణ్ యాదవ్, కుల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 ఉద్యోగిని సన్మానించిన శివ కేశవ ఆలయ కమిటీ సభ్యులు

**ముస్తాబాద్: అక్టోబర్ 11 ( ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని శివకేశవ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముస్తాబాద్ పట్టణానికి చెందిన సుంచు జితేందర్ గ్రూప్ 2 ఫలితాల్లో ఉద్యోగం సాధించినందుకు శివకేశవ ఆలయ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించారు,జితేందర్ ను ఆదర్శం తీసుకొని యువత ఉద్యోగాలు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మీరుదొడ్డి శరయ్య ఉపాధ్యక్షులు మీసా శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సద్ది మధుసూదన్ రెడ్డి కోశాధికారి అగుల రాజేశం కంచం నరసింహులు తాళ్లరాజు



బండారు సత్తయ్య ,బాలయ్య, ఎల్లం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు..

## సింగల్ విండో ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి**

**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి):**

తిమ్మాపూర్ సింగిల్ విండో పరిధిలో ఆదివారం పది గంటలకు గొల్లపల్లి, తిమ్మాపూర్,గుండారం గ్రామాలలో సింగిల్ విండో ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తిమ్మాపూర్ సింగిల్ విండో వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణ మూర్తి తెలిపారు. ఇటీవల తిమ్మాపూర్ సొసైటీ లో జరిగిన మహాజన సభలో మెజారిటీ సభ్యుల



ఏకాభిప్రాయం మేరకు సింగిల్ విండో కేంద్రాలు ఏర్పాటు చేయాలని తీర్మానించడం జరిగిందని వడ్ల కొనుగోలు కేంద్రాలు సొసైటీ కి వచ్చేలా చూసిన సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డికి కృష్ణమూర్తి తో పాటు పాలకవర్గం,రైతులు ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రమున్నూరు కాపు సభ్యత్వ కార్డు పంపిణీ చేసిన ఎంపీ వాద్దిరాజు రవిచంద్ర పటేల్



**గంభీరావుపేట అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్, , రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూర సురేష్ పటేల్ , వారి సంఘ సభ్యులు శనివారం రోజు, పుట్టం పురుషోత్తం రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మేరకు, ఎంపీ వాద్దిరాజు రవిచంద్ర చేతుల మీదుగా, శనివారం రోజు, తన కార్యాలయంలో మున్నూరు కాపు ఐడి కార్డుల పంపిణీ చేసినారు, ఆయన మాట్లాడుతూ, మున్నూరు కాపులు అన్ని విధాల ఎదగాలని, కోరారు, మున్నూరు కాపురాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ, మున్నూరు కాపులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, రాష్ట్రంలో కాపుల కోసం ఎంత దూరమైనా వస్తానని, కాపుల అభివృద్ధి నా లక్ష్యమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో, ఎంపీ తోపాటు, రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజేషన్ సెక్రెటరీ కూర సురేష్ పటేల్, చత్రపతి శివాజీ మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి, పల్లె శ్రీనివాస్ పటేల్, కొట్టే వెంకటేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఆదాయ పెంపుకై కిసాన్ గ్రామీణ మేళా

## కిసాన్ జాగరణ్ అధ్యక్షులుపి. సుగుణాకర్ రావు




**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 11( ప్రజాజ్యోతి):** కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో డిసెంబర్ 1, 2, 3 తేదీలలో రైతు ప్రయోజనాలకై కిసాన్ గ్రామీణ మేళా నిర్వహిస్తున్నామని కిసాన్ జాగరణ్ అధ్యక్షులు రైతు నాయకులు పి సుగుణాకర్ రావు తెలిపారు. కరీంనగర్ లో శనివారం పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి సుగుణాకర్ రావు మాట్లాడుతూ 2022, 2023 సంవత్సరాలలో రెండు పర్యాయాలు కరీంనగర్లో రైతు ప్రయోజనాలకై కిసాన్ గ్రామీణ మేల పెద్ద ఎత్తున నిర్వహించామనితెలిపారు. కిసాన్ గ్రామీణ మేళ తెలంగాణలోనే అధిక సంఖ్యలో ప్రజలు సందర్శించిన వ్యవసాయ ప్రదర్శనలుగా గుర్తించబడిందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా వినూత్న పద్ధతులతో ఆధునిక, శాస్త్ర, సాంకేతిక అభివృద్ధి రైతు వద్దకు చేర్చుట, రైతు పంటల అధిక ఉత్పత్తిని పెంచేల, రైతులు తమ పంటలను అధిక ధరలకు అమ్ముకునే అవగాహన, పంట మార్పిడితో వచ్చే లాభాలు, డ్రోన్స్, రోబోట్స్ లాంటి కొత్త పరికరాల వినియోగం, డైరీ, గొర్రెల పెంపకం, ఫామ్ ఆయిల్, కూరగాయలు, పండ్ల తోటలతో లాభాలు గడించడం లాంటి అనేక విషయాలపై రైతులను చైతన్య పరిచాలనే లక్ష్యంగా కిసాన్ జాగరన్, నవనిర్మాణ ఫౌండేషన్ సంయుక్తంగా ఈ కిసాన్ గ్రామీణ మేలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర ,రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు అధికారులు భాగస్వామ్యులుగా చేసే కేంద్ర, రాష్ట్ర పథకాలు రైతులకు చేర్చే విధంగా ఈ మేళా ఉంటుందని తెలిపారు. రైతులకు కావలసిన మిషనరీ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు హెూల్ సేల్ ధరలకే వారు అమ్ముటకు కొన్ని కంపెనీలు ప్రకటిస్తాయని తెలిపారు. రైతులకు విషయ అవగాహనతో పాటు తక్కువ ధరకే వ్యవసాయ ఇన్పుట్స్ లభించనున్నాయని తెలిపారు. నవనిర్మాణ ఫౌండేషన్ అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ రైతులకు, గ్రామీణ ప్రజలకు లాభం చేకూర్చే విధంగా ఈ కిసాన్ గ్రామీణ మేల ఉంటుందని ఈ తరహా లో తెలంగాణ రాష్ట్రంలో మరెక్కడ వ్యవసాయ ప్రదర్శన ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవనిర్మాణ ఫౌండేషన్ సభ్యులు సాయి జ్యోతి, గంప జగన్, దుర్గం మారుతి, జెడి భగవాన్, తాడూరి బ్రహ్మం, కూరగాయల తిరుపతి, మిరియాల్కర్ ఆనంద్, నగునూరి లక్ష్మణ్, నరసింహారెడ్డి, సత్యనారాయణ రావు, కుమార్, బ్రిడ్జ్ మోహన్ రాథోడ్, భాష బోయిన ప్రదీప్, ఇతర రైతు నాయకులు పాల్గొన్నారు.

# డెమోక్రటిక్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ 5వ వార్షికోత్సవ వేడుకలు



**జమ్మికుంట,అక్టోబర్11 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ పట్టణంలో డీజేఎఫ్ డెమోక్రటిక్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 5వ వార్షికోత్సవం సందర్భంగా హుజురాబాద్ సివిల్ ఆసుపత్రిలో గర్భిణీలకు, రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డీజేఎఫ్ సంస్థ సామాజిక సేవకు ప్రాధాన్యతనిస్తూ, అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా సమాజంలో మానవతా విలువలను పెంపొందించడమే మా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో డీజేఎఫ్ యూనియన్ నాయకులు పల్లె సతీష్, మట్టెల సంపత్,మొలుగు వంశీ,మిట్టపల్లి సురేందర్ , గోడిశాల రమేష్, ముషం రమేష్, చింతిరెడ్డి సందీప్ రెడ్డి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న భక్తులకు భీమన్న ఆలయంలో దర్శనం ఏర్పాటు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- లాంచనంగా ఆర్జిత సేవలు ప్రారంభం**



**వేములవాడ, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి):** వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా అనుబంధం ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో శనివారం లాంచనంగా ఆర్జిత సేవలు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగాశ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేఆది శ్రీనివాస్ కోడె మొక్కుని ప్రారంభించారు. అనంతరం భీమేశ్వర స్వామి వారిని దర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూదక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి విస్తరణలో భాగంగా రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు భీమేశ్వర ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. వేద పండితులు బ్రాహ్మణులు రాష్ట్ర ప్రభుత్వం పక్షాన రాజన్న సన్నిధికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రుల భక్తుల సమక్షంలో గత ఏడాది నవంబర్ 20 తేదీన రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారని తెలిపారు. 42 కోట్లతో రోడ్డు వెడల్పు 76 కోట్లతో ప్రస్తుతం ఆలయ విస్తరణ చేస్తున్నామని స్పష్టం చేశారు. శ్రీశ్రీ విధు శేఖర భారతి శర్మ శృంగేరి పీఠాధిపతి వారి అనుమతి సలహాలు సూచనలు తీసుకుని ఆలయ విస్తరణ చేపడుతున్నామని, రాజన్న ఆలయంలో పనులు జరుగుతున్న నేపథ్యంలో స్వామి వారికి ఏకాంత సేవలు ఏదవిధిగా జరుగుతాయని తెలిపారు. పార్వతీ పరమేశ్వర ఉత్సవ మూర్తులను క్షేత్రపాలకుడు అనంత పద్మనాభ స్వామి ఉత్సవ మూర్తులను రాజన్న భక్తుల మధ్య ఊరేగింపుగా భీమేశ్వర్ ఆలయానికి తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించాం అని, రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు భీమేశ్వర ఆలయంలో దర్శనాలు, ఆర్జిత సేవలు కల్పిస్తున్నామన్నారు. రాజన్న, భీమన్న ఆశీస్సులు అందరిపై ఉండాలని, లోక కళ్యాణం జరగాలని కోరుకున్నారు. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు. రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్న క్రమంలో పరిరక్షణ కమిటీ సభ్యుల సూచనల, సలహాలు తీసుకొని ముందుకు పోతున్నామని, రాజన్న భక్తులు, పరిరక్షణ కమిటీ సభ్యులు, ప్రజలు రాజన్న ఆలయ అభివృద్ధి విషయంలో సంపూర్ణ సహకారాన్ని అందించాలని కోరారు. రానున్న మరో వంద సంవత్సరాల వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని భరోసానిచ్చారు. రోడ్డు వెడల్పులో ప్రభుత్వ అధికారుల సహకారాలు మరవలేనివని కొనియాడారు. ఈ నెల 19న శృంగేరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి శర్మ వేములవాడ విచ్చేయనున్నారని, రాజన్న ఆలయానికి వచ్చి స్వామివారి దర్శించుకుని, పలు సూచనలు సలహాలు ఇవ్వనున్నారని పేర్కొన్నారు. స్వామి వారికి ఘనస్వాగతం పలుకుదామని పిలుపునిచ్చారు.



# ఇందిరమ్మ హౌసింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయండి

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు రామగుండం ఎమ్మెల్యే వినతి



**గోదావరిఖని , అక్టోబర్ 11(ప్రజా జ్యోతి) :** ఇందిరమ్మ హౌసింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు. శనివారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. రామగుండం పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ఎన్ టి పి సి సిఎస్ఆర్ నిధుల నుంచి తగిన నిధులను విడుదల చేయాలని కోరారు. అంతర్గాం,పాలకుర్తి మండలాలలో రోడ్లు,డ్రైయిన్ల నిర్మాణానికి కావలసిన నిధులను కేటాయించాలని కూడా ఎమ్మెల్యే కోరారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# సగరుల సంక్షేమ కోసం వొడితల ప్రణవ్ కి వినతి పత్రం



**జమ్మికుంట, అక్టోబర్11 ( ప్రజాజ్యోతి ):** సగరుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని కరీంనగర్ జిల్లా సగర సంఘం అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు. శనివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ని సగర సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల హుజూరాబాద్ మండలంలోని కనుకులగిద్ద గ్రామ సగర కుల సంఘం భవనానికి రూ. 5లక్షలు మంజూరు చేయించినందుకు శాలువా కప్పి, పూల మొక్క అందజేశారు. నిధుల మంజూరుకు కృషి చేసినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. వీణవంక మండలంలోని రెడ్డిపల్లి, కొత్తపల్లి, శ్రీరాములపేట, వల్బాపూర్, జమ్మికుంట, హుజూరాబాద్ పట్టణాలల్లో సగర సంఘం భవనాలకు భూమి కేటాయించడంతో పాటు ప్రత్యేకమైన నిధులు మంజూరు చేయించాలని వినతి పత్రం కోరారు.. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షుడు ఏరుకొండ ప్రసాద్ సగర, కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ మండల అధ్యక్షుడు, సగర సంఘం నాయకుడు కొల్లూరి కిరణ్ సగర, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గుంటి రాజయ్య సగర, సగర సంఘం నాయకులు కుర్మిండ్ల సుఖేష్ సగర, బొడిపెల్లి కుమార్ సగర, గుంటి శంకరయ్య పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారి హత్యకేసులో నేరస్తుడి రిమాండ్

**-ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**వేములవాడ, అక్టోబర్ 11, (ప్రజాజ్యోతి):**
వేములవాడ పట్టణంలోని నంది కమాన్ వద్ద సెప్టెంబర్ 19, 2025 రోజున సిరిసిల్లకు చెందిన మాజీ కౌన్సిలర్, రియల్ ఎస్టేట్ వ్యాపారి సిరిగిరి రమేష్ హత్య కేసులో ప్రధాన నేరస్తుడు చిర్రం రవి ని పట్టుకొని రిమాండ్ తరలించినట్టు ఎస్పీ శేషాద్రి రెడ్డి తెలిపారు. శనివారం హత్యకు సంబంధించిన వివరాలను ఏ ఎస్పీ మీడియాకు వెల్లడించారు.చందుర్తిలో గల భూమిని ఎస్సీ కార్పొరేషన్ లోన్ పై పెట్రోల్ బంక్ నిమిత్తం చిర్రం రవి సిరిగిరి రమేష్ కు రిజిస్ట్రేషన్ చేశాడు. కానీ పెట్రోల్ బంక్ ఇవ్వలేదు. తిరిగి భూమినిరిజిస్ట్రేషన్ కూడా చెయ్యలేదు. ఈ భూమి నాదే అంటూ అమ్మకానికి ప్రయత్నాలుమొదలు పెట్టాడు. ఇట్టి విషయం తెలుసుకున్న చిర్రం రవి తన భూమి తనకు దక్కాలంటే సిరిగిరిరమేష్ ను అంతం చెయ్యాలని నిర్ణయించుకొని ఎద్దండి వెంకటేష్, అలా వంశిలతోకలిసి పథకం ప్రకారంసెప్టెంబర్ 19 రోజున పెద్దూరుసబ్ స్టేషన్ సమీపంలో కారు ఆపి, కారులో నిద్రిస్తున్న సిరిగిరి రమేష్ ను, అలా వంశీ కదలకుండాగట్టిగా కాళ్లు పట్టుకొని ఉండగా, చిర్రం రవి కారు వెనక సీట్లో కూర్చొని సిరిగిరి రమేష్ ను కదలకుండాగట్టిగా పట్టుకోగా, డ్రైవర్ సీట్ లో కూర్చున్న ఎద్దండి వెంకటేష్ తనతో తెచ్చుకున్న కత్తితో సిరిగిరిరమేష్ గొంతులో, చాతిపై పలు మార్లు పొడిచి హత్య చేశారు. అనంతరం సిరిగిరి రమేష్చనిపోయడని నిర్ధారించుకొని, ఎద్దండి వెంకటేష్ శవాన్ని కారులో తీసుకువచ్చి వేములవాడలోనినంది కమాన్ సమీపంలో గల రమేష్ యొక్క నందీశ్వర టౌన్ షిప్ వెంచర్ లో కారు వదిలిపెట్టిపారిపోయారు. రవి తనకు తెలిసిన వారితో సిరిగిరి రమేష్ వద్ద చాలా ప్లాట్లుమధ్యవర్తిగా ఉండి కొనిపించాడు. సిరిగిరి రమేష్ అందులో చాలా ప్లాట్లను డబుల్ రిజిస్ట్రేషన్చేశాడు. అట్టి ప్లాట్ల గురించి కూడా ఇద్దరి మధ్యలో గొడవలు ఉన్నాయి. దీంతో భూ వివాదాల కారణంగా హత్య చేసినట్లు స్పష్టం చేశారు. ఇట్టి కేసులో నిందితులైన ఎద్దండి వెంకటేష్,అలా వంశీలను గతంలో రిమాండ్ కు తరలించడం జరిగిందని, ప్రధాన నిందితుడిని సైతం పట్టుకొని రిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు.నేరస్తుని పట్టుకోవడంలో కృషి చేసినఎస్సై రామ్మోహన్, సిబ్బంది తిరుపతి, సమయుద్దీన్, రాజకుమార్, పాష గోపాల్ లను ఏఎస్పి శేషాద్రిని రెడ్డి రివార్డుతో అభినందించారు.




# ఇసుక ట్రాక్టర్ పట్టివేత -కేసు నమోదు ,రిమాండ్

**ఎస్సై రాహుల్ రెడ్డి**

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 11( ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి కథనం ప్రకారం పదిరా గ్రామానికి చెందిన బొడ్డు మధు అతని టాక్టరు ఎలాంటి అనుమతి పత్రాలను లేకుండా ఇసుక తీసుకపోతుండగా పట్టుకొని కేసు నమోదు చేసి ,కోర్టులో హాజరు పరచగా అతనిని 14 రోజుల జ్యూడిషల్ రిమైండ్ కు పంపినట్లుగా పోలీసులు తెలిపారు .ఎలాంటి అనుమతి లేని ఇసుక తవ్వినచో కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై హెచ్చరించారు.



## మంత్రి కొండా సురేఖను కలిసిన

# నరకాసుర వధ ఉత్సవ కమిటీ

- **ఉత్సవ విజయవంతానికి ప్రభుత్వ సహకారం అందించండి**
- **మంత్రిని కోరిన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి**



**వరంగల్ సిటీ, అక్టోబర్ 11(ప్రజాజ్యోతి):**
దీపావళి పండుగ సందర్భంగా ఉర్సు గుట్ట కుడా మైదానంలో జరుగు నరకాసుర వధ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుటకు ప్రభుత్వం నుండి అన్ని విధాల ఏర్పాట్లు చేయిస్తానని మంత్రి కొండ సురేఖ అన్నారు. శనివారం నరకాసుర వద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో హైదరాబాదులో మంత్రి స్వగృహంలో ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఆనందం కలిగించడానికి తగు ఏర్పాట్ల విషయంపై వినతిపత్రం ఇచ్చి 19వ తారీఖున జరుగు ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని శాలువా కప్పిపూల మొక్కను అందజేసి ఆహ్వాన పత్రమును అందజేశారు. ఉర్సుగుట్ట ద్ద జరుగు ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్ల విషయంపై జిల్లా కలెక్టర్ కి, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు పెద్ద ఎత్తున బందోబస్తుఏర్పాట్లకు కమిషనర్ ఆఫ్పోలీస్(సిపి)కుతెలియపరుస్తానని మంత్రి కొండ సురేఖ తెలిపినారు. వినతి పత్రం ఇచ్చి ఆహ్వానించిన వారిలో నరకాసురవద ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవి, కోశాధికారి మరుపల్ల గౌతమ్, ఉపాధ్యక్షులు ఆవునూరి రామ్మూర్తి, దూడ బాల కొమురెల్లి, సహాయ కార్యదర్శి వనం కుమార్, శెట్టి మోహన్, కార్యనిర్వాహక కార్యదర్శులు అన్న కుమారస్వామి, టం టం నరసింహ, ఆర్గనైజర్ ఆవునూరి ఐలేశం, సభ్యులు మరుపల్ల శివ, గౌడ రాము, కాటం సతీష్, ద్రౌపతి సురేష్ ఉన్నారు.

## ఖని లో వాలీబాల్ ఎంపిక పోటీలు

**ఆర్జీవన్ జట్టుపై ఆర్జీ టు జట్టు విజయం**



**గోదావరిఖని , అక్టోబర్ 11(ప్రజా జ్యోతి):**
గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్జీవన్,అర్జీటు జట్ల మధ్య జరిగిన కంపెనీ స్థాయి వాలీబాల్ ఎంపిక పోటీలలో అర్జీ2 జట్టు ఆర్జీవన్ జట్టు పై గెలుపొందింది.శనివారం జరిగిన ఈ పోటీలను ఆర్జీ వన్ ఎస్ ఓ టు హాజరై పోటీలను ప్రారంబించారు.ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.ఎల్లందు ఏరియాలో జరుగనున్న కంపెనీ లెవెల్ తో పాటు కోలిండియా స్థాయిలో కూడా గెలిచి సింగరేణికి కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ జీవన్ స్పోర్ట్స్ సూపర్వైజర్ హెచ్ రమేష్,ఆర్జీ 2 స్పోర్ట్స్ సూపర్వైజర్ ఎం.నరేందర్ రెడ్డి,కోఆర్డినేటర్ సామల సత్యనారాయణ,కిషోర్,జాన్ కెనడి,అశోక్ పాల్గొన్నారు.

## ఫేక్ కాల్స్ ని నమ్మకండి జిల్లా వైద్యశాఖఅధికారి

**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి ):**
జిల్లా వైద్యశాఖ కార్యాలయంలో ఉద్యోగాలు ఇస్తామని ఫేక్ కాల్స్ గత రెండు రోజులుగా వస్తున్నాయని అలాంటివి నమ్మకద్దని తెలిపారు సిబ్బందికి ఫేక్ కాల్స్ వస్తున్నాయని సిరిసిల్ల ప్రజలు గమనించాలని తెలిపారు జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఎన్నికల నియమా వలి దృష్ట్యా ఎలాంటి ఉద్యోగ ప్రకటన ఇవ్వలేదన్నారు ఉద్యోగ ప్రకటనకై వెబ్సైట్ ద్వారా, పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు వ్యక్తిగత సమాచారం గానీ, డబ్బు మరియు ఇతర వివరాలు సిబ్బంది ఫోన్ ద్వారా అడగరని సిరిసిల్ల ప్రజలు గమనించగలరని తెలిపారు ఇలాంటి ఫేక్ కాల్స్ వచ్చిన యెడల దగ్గర్లోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగలరని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియచేసారు.

## మానేరు చెక్ డ్యామ్ లో

# గల్లంతై వ్యక్తి మృతి

**కస్బె కట్కూర్ లో ఘటన**

**తంగళ్ళపల్లి అక్టోబర్ 11:( ప్రజా జ్యోతి):**
మానేరు చెక్ డ్యామ్ లో ఈత కొట్టేందుకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవషత్తు గల్లంతై మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. తంగళ్లపల్లి మండలం కస్బె కట్కూర్ గ్రామంలోని మానేరు చెక్ డ్యామ్ వద్ద శనివారం ఈత కొట్టేందుకు వెళ్లిన లాలా రాజ్ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు నీటిలో పడి గల్లంతయ్యాడు. సరదాగా ఈతకు వెళ్లిన లాలా రాజ్ నీటిలో మునిగి గల్లంతు కావడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.



హుటా హుటీన సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మానేరులో గాలింపు చర్యలు చేపట్టగా, కొన్ని గంటల తర్వాత లాలా రాజ్ మృతదేహం లభ్యమైంది. ఈత కొట్టేందుకు వచ్చి ప్రాణాలు కోల్పోయిన లాలా రాజ్ మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.